www.vishalabharati.com
epaper:vishalabharati.com

# విశాల భారతి

తెలుగు దినపత్రిక

సోమవారం,10, 06, 2024
హైదరాబాద్

సంపుటి: 2 సంచిక: 238



# మోడీ మూడోసారి

## ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన మోడీ

- నెహ్రూతో సమంగా వరుసగా మూడుసార్లు ప్రధానిగా
- కీలకశాఖలు బీజేపీ వద్దే
- దేశ విదేశాల నుంచి అతిథిలు

**విశాల భారతి, నేషనల్ బ్యూరో**



నరేంద్ర మోదీ తరవాత రాజ్‌నాథ్ సింగ్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన రక్షణశాఖ మంత్రిగా కొనసాగనున్నారు. రాజ్‌నాథ్ సింగ్ తరవాత అమిత్ షా మంత్రిగా బాధ్యతలు తీసుకున్నారు. ఆయన మరోసారి హెూం మంత్రి పదవిలోనే కొనసాగుతారు. ఇప్పటి వరకూ బీజేపీ జాతీయ అధ్యక్షుడి పదవిలో కొనసాగిన జేపీ నడ్డాకి ఈ సారి కేబినెట్‌లో చోటు దక్కింది. ఆయన కూడా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.తరవాత నిర్మలా సీతారామన్, మనోహర్ లాల్ ఖట్టర్, పియూష్ గోయల్, శివరాజ్ సింగ్ చౌహాన్ మంత్రులుగా బాధ్యతలు తీసుకున్నారు. 8 వేల మంది అతిథులు హాజరైన ఈ కార్యక్రమానికి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. మొత్తం 7 దేశాల అధినేతలు ఈ వేడుకలో పాల్గొన్నారు. 2014లో మే 26 వ తేదీన తొలిసారి భారత ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు మోదీ. ఆ తరవాత 2019లో మే 30న ఈ బాధ్యతలు తీసుకున్నారు. ఇప్పుడు ముచ్చటగా మూడోసారి జూన్ 9న ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. హ్యాట్రిక్ కొడతామని ముందు నుంచి చెబుతూ వచ్చిన మోదీ అనుకున్న లక్ష్యాన్ని సాధించారు. అప్పట్లో జవహర్ లాల్ నెహ్రూ వరుసగా మూడుసార్లు ప్రధానిగా ఎన్నికయ్యారు. ఆ రికార్డుని సమం చేస్తూ మోదీ చరిత్ర సృష్టించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ ఎంపీలు సహా పలువురు కీలక నేతలు, రాజకీయ సినీ ప్రముఖులు హాజరయ్యారు. బీజేపీ



..వివరాలు 2 లో

## కిషన్ రెడ్డి, బండికి...
## బంపర్ ఆఫర్

- తెలంగాణ నుంచి ఆ ఇద్దరికీ ప్రాతినిధ్యం
- రాష్ట్రాభివృద్ధికి నిధులు కావాలంటూ రిక్వెస్ట్

6





పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి మరోసారి ఘన విజయం సాధించిందని సంగతి తెలిసిందే. వరుసగా మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోదీ నేడు ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో ఈరోజు రాత్రి 7-8 గంటల మధ్య ప్రమాణ స్వీకారం ఉండనుంది. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు వివిధ దేశాధినేతలు ఇప్పటికే దేశ రాజధాని ఢిల్లీకి చేరుకున్నారు.

విశాలభారతి,స్టేట్ బ్యూరో

ప్రశాంతంగా...
గ్రూప్ -1 ప్రిలిమ్స్

3

## బీజేపీ స్టేట్ చీఫ్‌గా...
# ఈటల



- దేశవ్యాప్తంగా రాష్ట్ర అధ్యక్షుల మార్పులు
- కిషన్ రెడ్డి, బండి సంజయ్ కు మాత్రమే పదవులు
- రాజేందర్ ను సంతృప్తి పరిచేలా హైకమాండ్ నిర్ణయం

**విశాలభారతి,స్టేట్ బ్యూరో :**

దేశంలో ఎన్డీఏ కూటమి మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్న తరుణంలో.. తెలంగాణపై బీజేపీ పార్టీ అధిష్ఠానం ప్రత్యేక దృష్టి సారించినట్టు కనిపిస్తోంది. మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తున్న నరేంద్ర మోదీ తన జట్టులోకి తెలంగాణ నుంచి కిషన్ రెడ్డిని, బండి సంజయ్ కుమార్‌ను ఇద్దరిని తీసుకుంటున్నారు. అయితే..

..వివరాలు 2 లో

## వైఎస్సార్ విగ్రహాలపై వికృత దాడులు శోచనీయం!

2

- ప్రజాస్వామ్యంలో అరాచకాలు అత్యంత దారుణం
- వైఎస్సార్ తెలుగు ప్రజల్లో విశేష ప్రజాదరణ పొందిన నేత
- కాంగ్రెస్ ఏపీ అధ్యక్షులు వైఎస్ షర్మిల





## ప్రభుత్వం ఇచ్చిన మాట...
# నిలబెట్టుకోవాలి

- రైతుల పంట పెట్టుబడి సాయంపై ప్రభుత్వం నోరువిప్పాలి
- అన్ని రకాల పంటలకు రూ.500 బోనస్ ఇవ్వాలి
- మాజీ మంత్రి హరీశ్‌రావు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో :**

వానాకాలం వచ్చినా రైతుల పంట పెట్టుబడి సాయంపై ప్రభుత్వం నోరు మెదపడం లేదని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. పంట సాగు కంటే ముందే ఎకరాకు ఇస్తామన్న రూ.7500 వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లాలో ఆయిల్‌పామ్ ఆయిల్‌పామ్ తొలి పంటను ఆదివారం నాడు రైతులు తీశారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అక్కెనపల్లిలోరైతు నాగేందర్ కోరిక మేరకు మొదటి పంటను మాజీ మంత్రి హరీశ్‌రావు కోశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. క్రాప్ మెయింటెనెన్స్ కింద ప్రభుత్వం రైతుకు ఏడాదికి రూ.4200 ఇవ్వాలన్నారు.ప్రభుత్వ సహకారం లేకపోవడంతో పామాయిల్ పంటపై రైతులు ఆసక్తి చూపించడం లేదని హరీశ్‌రావు అన్నారు. ప్రభుత్వం రైతులకు ఇస్తామన్న రైతు భరోసా

....మిగతా 2 లో



2

## 6నెలల్లోలబ్ధిదారులకు..
## ఇళ్లు అందజేస్తాం

- త్వరలో రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



# మోడీ మూడోసారి

నేతృత్వంలోని %చీణూ% కూటమి 293 స్థానాలు గెలుచుకుంది. అటు గత ఎన్నికలతో పోల్చుకుంటే మెజార్టీ తగ్గినప్పటికీ ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మేజిక్ ఫిగర్‌ని దాటింది. గత రెండు ఎన్నికల్లోనూ మెజార్టీ సాధించి సింగిల్ లార్జెస్ట్ పార్టీగా అవతరించిన బీజేపీ ఈ సారి మాత్రం ప్రభుత్వ ఏర్పాటు కోసం మిత్రపక్షాలపై ఆధారపడాల్సి వచ్చింది. తెలుగు దేశం పార్టీ, జేడీయూ ప్రభుత్వ ఏర్పాటులో కీలక పాత్ర పోషించాయి. టీడీపీకి ఈ సారి కేబినెట్‌లో మూడు మంత్రి పదవులు దక్కాయి. ఈ సారి కేబినెట్‌లో కొత్తగా 7గురికి అవకాశం దక్కింది. కొంత మంది మంత్రులను హైకమాండ్ పక్కన పెట్టింది. 2014లో మోదీ తొలిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. 2019లోనూ విజయం సాధించి తిరుగులేని నేతగా ఎదిగారు. 2024 ఎన్నికల్లోనూ ఎన్డీయేకు 293 స్థానాలు దక్కడంతో మళ్లీ ప్రధానిగా పగ్గాలు చేపట్టే అవకాశం లభించింది. ఈసారి ఐదుగురు తెలుగు ఎంపీలకు కేంద్ర మంత్రివర్గంలో చోటు దక్కింది. మోదీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి దాదాపు 8వేల మంది దేశ, విదేశీ ప్రముఖులతో పాటు సార్క్ సభ్య దేశాల నేతలు హాజరయ్యారు. సుప్రీంకోర్టు సీజే జస్టిస్ డీవై చంద్రచూడ్, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, తెదేపా అధినేత చంద్రబాబు, జేడీయూ అధినేత నీతీశ్ కుమార్, జనసేన అధినేత పవన్ కల్యాణ్, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ, సినీనటులు షారుక్ ఖాన్, రజనీకాంత్‌తో పాటు ఆధ్యాత్మికవేత్త చినజీయర్ స్వామి, పలు పీఠాలకు చెందిన అధిపతులు తరలివచ్చారు.

## మూడోసారి ప్రమాణం..

వరుసగా మూడో సార్వత్రిక ఎన్నికల్లోనూ భాజపాను విజయపథంలో నడిపించిన నరేంద్ర మోదీ.. తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత అంతటి ఘనత సాధించిన నేతగా చరిత్ర సృష్టించారు. నెహ్రూ తర్వాత ఏ ప్రధానీ వరుసగా మూడుసార్లు తమ సారథ్యంలోని పార్టీలను ఈ స్థాయిలో గెలిపించిన దాఖలాల్లేవు. 1950 సెప్టెంబరు 17న గుజరాత్‌లోని పేద కుటుంబంలో జన్మించిన మోదీ.. రాజకీయాల్లో ఒక్కో మెట్టు ఎక్కుతూ 2001లో తొలిసారి గుజరాత్ సీఎంగా బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత వెనుదిరిగి చూడలేదు.

తనదైన నాయకత్వ పటిమతో వరుసగా 2014, 2019 సార్వత్రిక ఎన్నికల్లో జాతీయ స్థాయిలో కమలం పార్టీకి సంపూర్ణ మెజార్టీ సాధించిపెట్టారు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో 'మోదీ గ్యారంటీ' పేరుతో గెలుపు బాధ్యతలను తన భుజస్కంధాల మీద వేసుకుని.. భాజపా నేతృత్వంలోని ఎన్డీయే కూటమిని విజయతీరాలకు చేర్చారు. అటల్ బిహారీ వాజ్‌పేయీ అనంతరం మూడోసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన రెండో కాంగ్రెసేతర నేత మోదీనే. అత్యధిక కాలం ప్రధానిగా పనిచేసిన మొదటి కాంగ్రెసేతర నాయకుడిగానూ రికార్డు సృష్టించారు.

విదేశీ అతిథులు

భారత ప్రధానిగా వరుసగా మూడోసారి నరేంద్ర మోదీ ప్రమాణస్వీకారోత్సవానికి పొరుగు దేశాధినేతలు తరలివచ్చారు. బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా, మాల్దీవుల అధ్యక్షుడు మొహ్మద్ ముయిజ్జు, శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే, నేపాల్ ప్రధాని ప్రచండ, మారిషస్ ప్రధానమంత్రి ప్రవింద్ కుమార్ జుగ్‌నౌద్, భూటాన్ ప్రధాని షెరింగ్ తోబ్గే, సీషెల్స్ ఉపాధ్యక్షుడు అహ్మద్ ఆఫిఫ్‌లు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. మొత్తంగా దాదాపు 8వేల మందికి పైగా అతిథులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





## భారత ప్రభుత్వ నూతన మంత్రి వర్గం

### కేబినెట్ మంత్రులు :

1) రాజ్‌నాథ్ సింగ్
2) అమిత్ అనిల్ చంద్ర షా
3) నితిన్ జయరాం గడ్కరీ
4) జగత్ ప్రకాష్ నడ్డా
5) శివరాజ్ సింగ్ చౌహాన్
6) నిర్మలా సీతారామన్
7) డా. సుబ్రహ్మణ్యం జయశంకర్
8) మనోహర్ లాల్
9) హరదనహళ్ళి దేవగౌడ కుమార స్వామి
10) పీయూష్ వేద్ ప్రకాష్ గోయల్
11) ధర్మేంద్ర ప్రధాన్
12) జితిన్ రాం మాంఝీ
13) రాజీవ్ రంజన్ సింగ్
14) శర్బానంద సోనోవాల్
15) డా. వీరేంద్ర కుమార్
16) కింజరాపు రామ్మోహన్ నాయుడు
17) ప్రహ్లాద్ వెంకటేష్ జోషి
18) జుయెల్ ఒరాన్
19) గిరిరాజ్ సింగ్
20) అశ్వినీ వైష్ణవ్
21) జ్యోతిరాదిత్య మాధవరావ్ సింధియా
22) భూపేంద్ర యాదవ్
23) గజేంద్ర సింగ్ షెకావత్
24) అన్నపూర్ణ దేవి
25) కిరణ్ రిజిజు
26) హర్దీప్‌సింగ్ పూరి
27) డా. మన్సూక్ మాండవీయ
28) గంగాపురం కిషన్ రెడ్డి
29) చిరాగ్ పాశ్వాన్
30) సి.ఆర్. పాటిల్

### సహాయ మంత్రులు (స్వతంత్ర బాధ్యత)

1) రావ్ ఇంద్రజీత్ సింగ్
2) డా. జితేంద్ర సింగ్
3) అర్జున్ రాం మేఘవాల్
4) ప్రతాప్‌రావ్ గణపతి రావ్ జాదవ్
5) జయంత్ చౌదరి

### సహాయ మంత్రులు

1) జితిన్ ప్రసాద్
2) శ్రీపాద్ యశో నాయక్
3) పంకజ్ చౌదరీ
4) కృష్ణ పాల్
5) రాందాస్ అథోవలె
6) రాంనాథ్ ఠాకూర్
7) నిత్యానంద్ రాయ్
8) అనుప్రియ పటేల్
9) వి. సోమన్న
10) డా.పెమ్మసాని చంద్రశేఖర్
11) ప్రొఫెసర్ ఎస్.పి సింగ్ భగేల్
12) శోభా కరణ్ రాజె
13) కీర్తివర్ధన్ సింగ్
14) బి.ఎల్.వర్మ
15) శంతను ఠాకూర్
16) సురేష్ గోపి
17) డా.ఎల్ మురుగన్
18) అజయ్ తంత
19) బండి సంజయ్ కుమార్
20) కమలేష్ పాశ్వాన్
21) భగీరథ్ చౌదరీ
22) సతీష్ చంద్ర దూబె
23) సంజయ్ సేథ్
24) రవనీత్ సింగ్
25) దుర్గాదాస్ ఉయికే
26) రక్షా నిఖిల్ ఖడ్సే
27) సుకంత మజుందార్
28) సావిత్రి ఠాకూర్
29) తోఖన్ సాహు
30) డా.రాజ్ భూషణ్ చౌదరీ
31) భూపతి రాజు శ్రీనివాస వర్మ
32) హర్ష్ మల్హోత్ర
33) నిముబాయ్ జయంతిబెన్ మమడియా
34) మురళీదర్ మొహెూల్
35) జార్జ్ కురియన్
36) పవిత్ర మార్గెరిట..

# బీజేపీ స్టేట్ చీఫ్‌గా... ఈటల!

**మొదటిపేజీ తరువాయి :**
దేశవ్యాప్తంగా రాష్ట్ర అధ్యక్షులకు మార్చే యోచనలో బీజేపీ అధిష్ఠానం ఉన్నట్టు తెలుస్తోంది. బీజేపీలో ఒక వ్యక్తికి ఒకే పదవి అనే సూత్రం ఆధారంగా ఇప్పటివరకు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా ఉన్న కిషన్ రెడ్డికి మరోసారి కేంద్రమంత్రిగా అవకాశం కల్పించటంతో.. పార్టీ బాధ్యతలు వేరొకరికి ఇవ్వాలని హైకమాండ్ నిర్ణయించుకున్నట్టు సమాచారం. ఈ క్రమంలోనే.. బీఆర్ఎస్‌లో మాస్ లీడర్‌గా ఎదిగి అనివార్య కారణాలతో బీజేపీలోకి వచ్చి ఇక్కడ సైతం కీలక నేతగా మారిన ఈటల రాజేందర్‌కు రాష్ట్ర పార్టీ పగ్గాలు అప్పజెప్పాలని అధిష్ఠానం ఆలోచిస్తున్నట్టు తెలుస్తోంది. ఈటల రాజేందర్.. తాజాగా జరిగిన లోక్ సభ ఎన్నికల్లో దేశంలోనే అతిపెద్దదైన లోక్ సభ నియోజకవర్గం మల్కాజిగిరి నుంచి బరిలో దిగి.. 3 లక్షలకు పైగా భారీ మెజార్టీతో గెలిచారు. అయితే.. మాస్ లీడర్ అయిన ఈటలకు ఈసారి మోదీ కేబినెట్‌లో ఛాన్స్ ఇస్తారని అంతా అనుకున్నా.. అది జరగలేదు. మరోవైపు.. డీకే అరుణ, ధర్మపురి అర్వింద్‌కు కూడా మంత్రివర్గంలో అవకాశం ఇస్తారని ప్రచారం నడిచినా.. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కు మాత్రం ఆ ఛాన్స్ దక్కింది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ఇప్పటి నుంచే పావులు కదుపుతోన్న హైకమాండ్.. పార్టీ బాధ్యతలను ఈటలకు అప్పగించనున్నారు. కాగా.. పార్టీలో చేరినప్పటి నుంచి ఈటల రాజేందర్‌కు అధిష్ఠానం సముచిత స్థానం ఇవ్వట్లేదన్న అసంతృప్తి ఆయన అభిమాన వర్గంలో ఉంది. ఈ క్రమంలోనే.. ఆయనకు తెలంగాణ బీజేపీ అధ్యక్ష బాధ్యతలు ఇవ్వటం ద్వారా.. అటు ఈటలను సంతృప్తిపరచటంతో పాటు రాష్ట్రంలో పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసి.. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి తీసుకురావొచ్చన్న ఆలోచనలో అధిష్ఠానం ఉన్నట్టు తెలుస్తోంది.

2003లో టీఆర్ఎస్ పార్టీలో చేరిన ఈటల రాజేందర్.. 2004లో కమలాపూర్ నుంచి ఉపఎన్నికతో కలిపి 2 సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. 2009లో హుజురాబాద్ నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఆ తర్వాత 2010లో జరిగిన ఉపఎన్నికల్లో మరోసారి ఈ స్థానం నుంచే గెలిచి తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదారు. ఆ తర్వాత 2014లోనూ టీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. 2014 లో కేసీఆర్ మంత్రివర్గంలో ఆర్థిక మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. 2018 ఎన్నికల తర్వాత ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు.

2021లో టీఆర్ఎస్ అధిష్ఠానానికి తనకు మధ్య వచ్చిన విభేదాలతో పార్టీకి మంత్రి పదవికి రాజీనామా చేసి బీజేపీలో చేరారు. ఉపఎన్నికలో బీజేపీ తరపున బరిలోకి దిగి.. హుజురాబాద్ నుంచి గెలిచి సంచలనం సృష్టించారు. అటు 2023 అసెంబ్లీ ఎన్నికల్లో హుజురాబాద్, గజ్వేల్ నుంచి పోటీ చేసిన ఈటల.. రెండు చోట్లా ఓడిపోయారు. అయితే.. 2024 లోక్ సభ ఎన్నికల్లో మాత్రం మల్కాజిగిరి నుంచి తొలిసారి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసి ఎంపీగా గెలిచారు ఈటల రాజేందర్.

# ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి





**మొదటిపేజీ తరువాయి :**
నిధులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. పచ్చిరొట్ట, జిలుగ, జనుము విత్తనాల సరఫరా చేయని దుస్థితి ఈ రాష్ట్ర ప్రభుత్వానిది అని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఎరువులు, విత్తనాల కొరత లేకుండా చూసిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రకాల పంటలకు రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇవ్వాల్సిన నిదులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని.. దగా చేయడం మంచిది కాదని హితవు పలికారు.

## 6నెలల్లోలబ్ధిదారులకు ఇళ్ల అందజేస్తాం



**విశాలభారతి, స్టేట్ బ్యూరో :** తెలంగాణ ఎన్నికల కోడ్ ముగియడంతో అభివృద్ధి పనులపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టి సారించారు. సూర్యాపేట జిల్లా హుజూర్నగర్లో ఆర్ అండ్ బీ, పంచాయితీ రాజ్, ఎలక్ట్రిసిటీ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఉత్తమ్ అభివృద్ధి పనులు పూర్తి నాణ్యతతో పూర్తిచేయాలని అధికారులని ఆదేశించారు. కోదాడ హుజూర్నగర్లలో చాలా వరకు లిఫ్ట్ గతంలో తనే మంజూరు చేశానని తెలిపారు. పూర్తి సామర్థ్యంతో లిఫ్టులు నడిచే విధంగా మరమ్మత్తులు చేపడుతున్నామన్నారు. రాష్ట్రంలో కొత్త లిఫ్ట్ మంజూరయ్యి పనులు కూడా ప్రారంభమయ్యాయని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఏర్పాటు చేసిన లిఫ్ట్ పనిచేసే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని సూచించారు. ప్రతి మూడు నాలుగు లిఫ్టకు కలిపి ఫిట్టర్ ఆపొరేటర్తో పాటు ఎలక్ట్రీషియన్ కూడా ఏర్పాటు చేసేలా ప్రయత్నం చేస్తున్నామన్నారు. మన రాష్ట్రంలో పూర్తి స్థాయిలో నూతన ఆయకట్టు సామర్థ్యాన్ని పెంచే ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. త్వరలో రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. రామస్వామి గట్టు సమీపంలో ఇళ్ల పరిశీలన సూర్యాపేట జిల్లా హుజుర్నగర్లోని రామస్వామి గట్టు సమీపంలోని ఇళ్లను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పరిశీలించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 2160 ఇళ్ల నిర్మాణం చేపట్టామన్నారు. దురదృష్టవశాత్తు పది సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. కేసీఆర్ ఇళ్లకు నిధులు మంజూరు చేశానని ప్రజలను మోసం చేశారని విమర్శించారు. గత ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా నిధులు మంజూరు చేయక మాటలతో కాలయాపన చేసిందని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత రూ.74 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. 6 నెలల్లో ఇళ్లు మంజూరు చేసి లబ్ది దారులకు అందచేస్తామని అన్నారు. ఇళ్ల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని తెలిపారు. మొదటి దపాలో హుజుర్నగర్ పట్టణ నిరుపేదలకు ఇస్తామని తెలిపారు.




## రాష్ట్రంలో వైఎస్సార్ విగ్రహాలపై వికృత దాడులు శోచనీయం

**విశాలభారతి,ఆంధ్రప్రదేశ్ :** ఏపీలో టీడీపీ-జనసేన కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్సార్ విగ్రహాలపై అల్లరి మూకలు చేస్తున్న వికృత దాడులపై ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఖండించారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి అరాచకాలు జరగడం అత్యంత దారుణం, మిక్కిలి శోచనీయమని అన్నారు. ఎటువంటి పరిస్థితుల్లోనూ ఇలాంటి రౌడీ చర్యలు ఖండించి తీరాల్సిందేనని స్పష్టం చేశారు. ఇది పిరికిపందల చర్య తప్ప మరోటి కాదని విమర్శించారు.తెలుగువాళ్ళ గుండెల్లో గూడుకట్టుకున్న వైఎస్సార్ విశేష ప్రజాదరణ పొందిన నాయకులు అని షర్మిల అన్నారు. తెలుగు ప్రజల హృదయాల్లో ఆయనది చెరపలేని ఒక జ్ఞాపకమని అన్నారు. అటువంటి నేతకు నీచ రాజకీయాలు ఆపాదించడం సరికాదని.. గెలుపు ఓటములు ఆపాదించడం తగదని హితవు పలికారు. వైఎస్సార్‌ను అవమానించేలా ఉన్న ఈ హీనమైన చర్యలకు బాధ్యులైన వారిపై వెనువెంటనే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోందన్నారు.

# ప్రశాంతంగా గ్రూప్ -1 ప్రిలిమ్స్





**విశాలభారతి,స్టేట్ బ్యూరో :** రాష్ట్రవ్యాప్తంగా గ్రూప్ -1 ప్రిలిమ్స్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. పరీక్షకు 4.03 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 31 జిల్లాల్లో 897 పరీక్ష కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఉదయం 10.30 గంటలకు ప్రారంభమైన పరీక్ష మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రశాంతంగా సాగింది.వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న 563 పోస్టుల భర్తీ కోసం నిర్వహించిన గ్రూప్ -1 ప్రశాంతంగా సాగింది. ఉదయం 10 గంటల వరకే అనుమతిస్తామని టీజీపీఎస్సీ ప్రకటించటంతో అభ్యర్థులు ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకున్నారు. ఐతే కొన్ని పరీక్షా కేంద్రాల వద్ద కొందరు అభ్యర్థులు ఆలస్యంగా రావడంతో నిరాశతో వెనుదిరిగారు. ప్రతి కేంద్రానికి ఒక సిట్టింగ్ స్క్వాడ్ బృందంతో పాటు 3 నుంచి 5 కేంద్రాలకు ఓ ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాన్ని ఏర్పాటు చేశారు.హైదరాబాద్ సహా వివిధ కేంద్రాల్లో గ్రూప్ -1 ప్రిలిమినరీ ఎగ్జామ్ ప్రశాంతంగా ముగిసింది. అబిడ్స్ స్టాన్లీ కాలేజ్ పరీక్ష కేంద్రానికి అభ్యర్థులు గంట ముందే తరలివచ్చారు. అధికారులు విధించిన నిబంధనలు పాటించాలని పరీక్షా కేంద్రాల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. మంచిర్యాల జిల్లా మందమర్రిలో ఏర్పాటు చేసిన కేంద్రానికి పలువురు అభ్యర్థులు ఆలస్యంగా కేంద్రానికి రాగా అనుమతించ లేదు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆలస్యంగా వచ్చివారికి పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చి ఇంటకి పంపంచారు. ఉదయం 10:30 గంటలకు ప్రారంభమైన పరీక్ష మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రశాంతంగా సాగింది.పరీక్షను నిఘానేత్రాల పర్యవేక్షణలో నిర్వహించారు. ఇందుకోసం అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాలు అమర్చారు. పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు చేశారు. సమీపంలోని జిరాక్స్ కేంద్రాలు కూడా మూసివేశారు. ప్రతి కేంద్రం వద్ద భారీ బందోబస్తును అధికారులు ఏర్పాటు చేశారు. జగిత్యాల జిల్లాలో నిర్వహించిన గ్రూప్-1 పరీక్షలో గందరగోళం ఏర్పడింది. ఓ ప్రైవేటు కాలేజీలో ఇన్విజిలేటర్ అత్యుత్సాహం కారణంగా అభ్యర్థులు మార్కులు కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పరీక్ష ముగియడానికి అరగంట సమయం ఉన్నప్పటికీ ఐదు నిమిషాలే ఉందని అభ్యర్థులను ఇన్విజిలేటర్ తొందరపెట్టాడు. దీంతో సమయం మించిపోతుందనే తొందరలో చాలామంది అభ్యర్థులు ఏదో ఒక ఆన్సర్‌ను బబుల్ చేశారు.తీరా చూస్తే ఇంకా సమయం ఉందని తెలియడంతో గ్రూప్-1 అభ్యర్థులు ఆందోళన చేపట్టారు. ఇన్విజిలేటర్ తొందర పెట్టినందున తమకు మార్కులు తగ్గే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై న్యాయం చేయాలంటూ కాలేజీ ఎదుట నిరసన చేపట్టారు.

# అక్షరయోధుడికి అంతిమ నివాళి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో :** అక్షర యోధుడు, రామోజీ గ్రూపు సంస్థల ఛైర్మన్ రామోజీరావు అంత్యక్రియలు ముగిశాయి. తెలంగాణ ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో పూర్తిచేశారు. గౌరవ సూచకంగా పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. రామోజీ ఫిల్మ్‌సిటీలోని విశాలమైన ప్రాంతంలో ఆయన నిర్మాణం చేయించుకున్న ఆ స్మృతి కట్టడం వద్దే అంతిమ సంస్కారాలు పూర్తిచేశారు. రామోజీరావు చితికి కుమారుడు, ఈనాడు ఎండీ సీహెచ్ కిరణ్ నిప్పంటించారు. రామోజీ గ్రూపు సంస్థల సిబ్బంది, అభిమానుల 'జోహార్ రామోజీరావు' నినాదాల మధ్య అంత్యక్రియలు ముగిశాయి. అంత్యక్రియల్లో తెదేపా అధినేత చంద్రబాబు, నారా లోకేశ్‌తో పాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, తెలంగాణ మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, సీతక్కతో పాటు భాజపా ఎంపీలు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ తదితరులు హాజరయ్యారు. ఏపీ నుంచి కేంద్ర మాజీ మంత్రి సుజనా చౌదరి, ఎమ్మెల్యేలు ప్రత్తిపాటి పుల్లారావు, చింతమనేని ప్రభాకర్, రఘురామకృష్ణరాజు, అరిమిల్లి రాధాకృష్ణ, వెనిగండ్ల రాము, పలువురు తెదేపా నేతలు పాల్గొన్నారు.

### పాడె మోసిన చంద్రబాబు

రామోజీరావు ఇంటి నుంచి ఫిల్మ్‌సిటీ ఆవరణలోని స్మృతివనం వరకూ దాదాపు నాలుగు కిలోమీటర్ల మేర అంతిమయాత్ర సాగింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పని చేసే రామోజీ గ్రూపు ఉద్యోగులు కూడా తరలివచ్చి వాహనం ముందు నడిచారు. కార్యసాధకుడికి కన్నీటివీడ్కోలు పలికారు. అశ్రు నయనాల మధ్య రామోజీరావు పార్థివ దేహం స్మృతివనానికి చేరుకుంది. తెలుగుదేశం అధినేత చంద్రబాబు, రామోజీరావు పాడె మోశారు. ఈటీవీ సీఈఓ బాపినీడు, ఈనాడు ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ నాగేశ్వరరావు, తెలంగాణ ఎడిటర్ డీఎన్ ప్రసాద్ సహా గ్రూప్ ఉన్నతోద్యోగులు పాడెమోశారు

# రాజువయ్యా.. మహారాజువయ్యా





- నరసాపురం ఎంపీకి కలిసివచ్చిన అదృష్టం
- అనూహ్యంగా లిస్ట్ లో పేరు

**విశాలభారతి,ఆంధ్రప్రదేశ్ :** నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో భూపతి రాజు శ్రీనివాస వర్మగా కంటే.. బీజేపీ వర్మగా ఆయన ప్రసిద్ధి. అంతగా పార్టీ పేరునే తన పేరుగా మార్చుకున్నారాయన. 34 ఏళ్లుగా పార్టీ కోసం నిర్విరామంగా కృషి చేస్తూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడ్డారాయన. ఆ విధేయతతోనే పార్టీ టికెట్ దక్కించుకున్నారు. ప్రజా క్షేత్రంలో భారీ విజయాన్ని అందుకున్నారు. తొలి విజయంలోనే మోదీ కేబినెట్‌లో సహాయ మంత్రి పదవి దక్కించుకున్నారు.చాలాకాలం నుంచి భాజపాలో ఉండటంతో ఆయన బీజేపీ వర్మగా స్థానికంగా గుర్తింపు పొందారు. 1967 ఆగస్టు 4న భూపతిరాజు సూర్యనారాయణరాజు, సీత దంపతులకు జన్మించారు. ఆయన భార్య వెంకటేశ్వరి దేవి. వర్మకు సంతానం లేదు. పీజీ వరకు చదువుకున్న ఆయన.. మున్సిపల్ కౌన్సిలర్‌గా, డీఎన్ఆర్ విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శిగా, కరస్పాండెంట్‌గా, భూపతిరాజు బాపిరాజు ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మన్‌గా వ్యవహరించారు. 1980 దశకంలో వామపక్ష విద్యార్థి నాయకుడిగా అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్)లో పని చేశారు. విద్యార్థుల సమస్యలు, ఫీజు విధానాలు, విద్యా సంస్థల్లో సౌకర్యాలు, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడారు. తర్వాత భాజపా విధానాలకు ఆకర్షితులై పార్టీలో చేరారు. 1991-1997 మధ్య కాలంలో భాజపా భీమవరం పట్టణ, పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షుడిగా పని చేశారు. అనంతరం జిల్లా కార్యదర్శిగా, నరసాపురం పార్లమెంట్ కన్వీనర్‌గా, జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా వ్యవహరించారు. 2010-2018 మధ్య మరోసారి జిల్లా అధ్యక్షుడిగా, జిల్లా ఇన్‌ఛార్జిగా, 2020-23 మధ్య రాష్ట్ర కార్యదర్శిగా వ్యవహరించారు. 2009 సార్వత్రిక ఎన్నికల్లో భాజపా నరసాపురం పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు.

అనూహ్యంగా వరించిన అదృష్టం

నరసాపురం పార్లమెంట్ స్థానం నుంచి కూటమి అభ్యర్థిగా భూపతిరాజు శ్రీనివాస వర్మ పేరు కూడా అనూహ్యంగానే తెరపైకి వచ్చింది. తొలుత భాజపా నుంచి రఘురామకృష్ణరాజు పేరు బలంగా వినిపించినా.. అందరి అంచనాలను తలకిందులు చేస్తూ వర్మ టికెట్ దక్కించుకున్నారు. తెదేపా, జనసేన మద్దతుతో అనూహ్య విజయం సాధించారు. వైకాపా అభ్యర్థి గూడూరి ఉమాబాలపై భూపతిరాజు శ్రీనివాస వర్మ 2,76,802 ఓట్ల ఆధిక్యం సాధించారు. గతంలో నరసాపురం లోక్‌సభ స్థానం నుంచి 1999, 2014లలో తెదేపా మిత్రపక్షం తరఫున బరిలో నిలిచిన భాజపా అభ్యర్థులు యూవీ కృష్ణంరాజు, గోకరాజు గంగరాజు గెలుపొందారు. 2019 ఎన్నికల్లో వైకాపా అభ్యర్థిగా పోటీ చేసిన రఘురామకృష్ణరాజు విజయం సాధించారు. మళ్లీ ఇప్పుడు తెదేపా, జనసేన మద్దతుతో భాజపా అభ్యర్థి అయిన వర్మను విజయం వరించింది.




# డేటా చోరీకి పాల్పడిన కేసులో హ్యాకర్ అరెస్టు

» డీజీపీ రవిగుప్తా



**విశాలభారతి,స్టేట్ బ్యూరో :** తెలంగాణ పోలీసు డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన %ఝషని జువవ , ఖాజుర్గా% యాప్‌లు, ఎస్ఎంఎస్ సర్వీస్ పోర్టల్ నుంచి డేటాను దొంగిలించిన హ్యాకర్‌ను అరెస్టు చేశారు. పోలీసుల డేటా దొంగిలించి 150 డాలర్లకు ఆన్‌లైన్‌లో అమ్మకానికి పెట్టినట్లు గుర్తించిన %ు+జూదీ% అధికారులు కేసు నమోదు చేశారు. అధునాతన సాధనాలను ఉపయోగించి, హ్యాకర్‌ను గుర్తించామని డీజీపీ రవి గుప్తా వెల్లడించారు. అరెస్టయిన హ్యాకర్‌కు సైబర్ నేరాల చరిత్ర ఉందని.. గతంలో ఇలాంటి హ్యాకింగ్ కేసుల్లో ప్రమేయం ఉందని తెలిపారు. ఈ కేసులో ప్రమేయం ఉన్న వ్యక్తుల గురించి కూడా విచారణ జరుపుతున్నామని పేర్కొన్నారు. వినియోగదారుడికి సంబంధించిన సున్నితమైన, ఆర్థిక డేటా లీక్ కాలేదని డీజీపీ రవిగుప్తా స్పష్టం చేశారు. %ఝషనివవవ% మొబైల్ అప్లికేషన్ డేటా రిపోజిటరీలో భాగంగా మొబైల్ నంబర్‌లు, చిరునామాలు, ఈమెయిల్ ఐడీల వంటి వినియోగదారుల సమాచారాన్ని మాత్రమే కలిగి ఉంటుందని తెలిపారు. బలహీనమైన పాస్‌వర్డ్‌ల కారణంగా హాక్ ఐ డేటాలోని నిర్దిష్ట విభాగాల్లోకి హ్యాకర్లు యాక్సెస్ పొంది ఉండవచ్చని అనుమానిస్తున్నామన్నారు.

# రాజకీయాలకు పాండియన్ గుడ్ బై



**విశాలభారతి,నేషనల్ బ్యూరో :** ఒడిశాలో బిజూ జనతా దళ్ ఓటమికి బాధ్యత వహిస్తూ క్రియాశీలక రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ఆ పార్టీ కీలక వీకే పాండియన్ ప్రకటించారు. ఈ ప్రయాణంలో ఎవరినైనా బాధపెట్టి ఉండే తనను క్షమించాలని కోరారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఒక వీడియోను షేర్ చేశారు. తనపై వ్యతిరేకంగా జరిగిన ప్రచారమే పార్టీ ఓటమికి కారణమైతే క్షమించాలని బీజేడీ కార్యకర్తల్ని వేడుకున్నారు. మరోవైపు, బీజేడీ అధినేత నవీన్ పట్నాయక్ శనివారమే తన వారసుడి విషయంపై స్పష్టతనిచ్చారు. "నా వారసుడు ఎవరని అడిగిన ప్రతిసారీ పాండియన్ కాదని చెప్పాను. అదే విషయం మళ్లీ చెప్తున్నాను. ప్రజలే నా వారసుడిని నిర్ణయిస్తారు" అని తెలిపారు. అయితే నవీన్ స్పష్టత ఇచ్చిన కొన్నిగంటలకే పాండియన్ కీలక నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ఇటీవల జరిగిన అసెంబ్లీ, లోక్సభ ఎన్నికల్లో బీజేడీని ఓడించి బీజేపీ విజయాన్ని దక్కించుకుంది.


మీ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నా ఫొటోలతో సహా సమస్యకు సంబంధించిన సమాచారాన్ని ...

ఈ క్రింది వాట్సాప్ నంబర్ కు షేర్ చేయగలరు...

9912162531

విశాల భారతి

GENERAL NEWS

Vishalabharathi Telugu Daily

www.ishalabharathi.comy

epaper: vishalabharathi.comy

జనరల్ న్యూస్



సోమవారం

10.06.2024

హైదరాబాద్

# బీర్సా ముండాకి విప్లవ జోహార్లు

▶▶ మహాజన సమితి ఆదివాసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కంగాల రమణకుమారి



**భద్రాచలం, విశాలభారతి:** బిర్సా ముండా ఉద్యమాల కొలిమని ఆయన త్యాగాలు నిడారంభ్రత తెగువ ధైర్యం నేటితరం ఆదివాసి నాయకత్వం అనుస రించాలని మహాజన సమితి మహిళ ఆదివాసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కంగాల రమణకుమారి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె ఓ ప్రకటనలో మాట్లా డుతూ ఆదివాసి తెగలపై అన్యాయాలు అక్రమాలు దాడులు జరుగుతా ఉంటే బిర్సా ముండా ముందుండి తిరుగుబాటు నినాదంతో ఆదివాసీ తెగలను ఐక్యపరచి అనేక ఉద్యమాలకు పురుడు పోశారని ఆమె కొనియాడారు. నిస్వార్ధంగా జాతి కోసం నిక్కచ్చిగా నిలబడి దెబ్బలాడిన ఏకైక వ్యక్తి ఆదివాసీ నేత బిర్సా ముండా అని ఆమె తెలిపారు ఆదివాసి తెగలకు జరుగుతున్న అన్యాయంపై నేటి తరం కూడా ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఆయన మార్గాన్ని అనుసరించాలని చట్టాలను హక్కులను కాపాడుకోవాలని ఆమె కోరారు.

# చిన్నపాటి వర్షానికె రోడ్లపై నీరు

▶▶ కాలువలు లేక సమస్య ▶▶ పట్టించుకోని అధికారులు



**అనంతగిరి, విశాలభారతి:** రోడ్డుపై పారుతున్న మురుగుతో వాహన దారులు, పాదచారులు నడవలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం పాలారం గ్రామం పంచాయతీలో ఒకటవ వార్డు రోడ్డులో ఇరువైపులా కాల్వలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇటీవల చిన్నపాటి వర్షానికే వరద, మురుగు నీరు రోడ్డుపై నిలిచిపో వడంతో నడిచేందుకు కూడా వీలులేని పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆ వేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్లు నిర్మించిన అధికారులు ఇరువైపులా కాలువలు ఏర్పాటు చేయాలేదని దీంతో మురుగు నీరు రోడ్లపై రోజుల తరబడి నిలిచిఉండిపోతోందని తెలిపారు. సీసీ రోడ్డుపై వర్షం కురిసిన ప్రతిసారీ నీరు పెద్ద ఎత్తున నిలిచి ఉండిపోతోంది. ఇటీవల కురిసిన వర్షంతో రోడ్లపై వర్షపు నీరు నిల్వ ఉండడమేకాకుండా, ఇళ్ల నుంచి వాడుక నీరు కూడా వచ్చి రోడ్లపై చేరి నిల్వ ఉండడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. కాల్వలు నిర్మించాలని, గతం లో ఉన్న కాల్వల్లో పూడిక తీయించాలని ప్రజలు అధికారులకు తెలిపారు.

# మంత్రి పొన్నం మీద అసత్య ఆరోపణలు చేస్తే సహించం



▶▶ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంత సుధాకర్

**సైదాపూర్, విశాలా భారతి :** తెలంగాణ ఉద్యమ నాయకుడు రాష్ట్ర బీసీ, రవాణా సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మీద అసత్య ఆరోపణలు చేస్తూ పత్రికా ప్రకటనలు చేస్తున్న హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పిచ్చి కూతలు కూస్తే బాగోదని కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ పక్షాన ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంత సుధాకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలకపాత్ర పోషించి రాష్ట్ర ఏర్పాటు కోసం పెప్పర్ స్ప్రే దాడిని కూడా తట్టుకొని తెలంగాణ ఏర్పాటు లక్ష్యంగా పనిచేసే ప్రస్తుతం హుస్నాబాద్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అత్యున్నత స్థాయికి తీసుకు వెళ్లాలని తపన పడుతున్న పొన్నం ప్రభాకర్ కు ప్రజల నుండి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక గతంలో పొన్నం ప్రభాకర్ వెంట పిల్లికూన లెక్క తిరిగి తనకే వెన్నుపోటు పొడిచిన కౌశిక్ రెడ్డి ఈరోజు పొన్నం ప్రభాకర్ గురించి అసత్య ఆరోపణలు చేయడం సరైనది కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుండారపు శ్రీనివాస్,ఎర్రల శ్రీనివాస్, వెల్ది రాజు, బొమ్మ గోని రాజు, మేకల రాజు తదితరులు పాల్గొన్నారు.

# సామాన్య కార్యకర్తకు దక్కిన అరుదైన గౌరవం



**సైదాపూర్, విశాల భారతి :** కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం లోని రాయికల్ గ్రామాన్నికి చెందిన వంగ వంశీ విద్యార్థి దశ నుండి విద్యార్థుల కోసం అనేక పోరా టాలు చేస్తూ జాతీయవాద కోసం ప్రతినిత్యం పనిచేస్తూ భా౦తీయ జనతా పార్టీలో సంస్థగతంగా పూర్తి సమయం కార్యకర్తగా ఆదిలాబాద్ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కీలకంగా పనిచేసి నేడు జాతీయ పార్టీ వారి సేవలను గుర్తించి నరేంద్రమోదీ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ప్రత్యేక ఆహ్వాని తులుగా నిలిచారు. దీనిపై మండల కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు.

# గిరిజనులకు రిజర్వేషన్ తగ్గిస్తే ఇక ఉద్యమమే



▶▶ మరో పోరాటానికి గిరిజనులు సిద్ధం

**మహబూబాబాద్, విశాలభారతి:** నేడు మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో ఏబి ఫంక్షన్ హాల్ లో గిరిజన రిజర్వేషన్ సాధన సమితి (జిఆర్ఎస్ ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం లో సభాధ్యక్షులు వహించిన తెలంగాణ ఉద్యమకారుడు గుగులోతు రవి నాయక్, అదే విధంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐక్య రాజ్య సమితి సభ్యులు జోగురాం నాయక్ మాట్లాడుతూ.. జనాభా దామాషా ప్రకారం ప్రభుత్వ శాసనం ద్వారా జీవో నెంబర్ 33 ద్వారా ఇచ్చిన ఎస్టీ రిజర్వేషన్ 10 శాతం ఉండాల్సిందే, రిజర్వేషన్ శాతం తగ్గించాలని గిరిజనులకు అన్యాయం చెయ్యాలని చేసే కుట్రలను తిప్పికొట్టాలి అని అన్నారు. అదే విధంగా %+.ూ% 3 కూడా అమలు చేసేదాకా కొట్లాడాల్సిన అవసరం మనకు ఉంది అని అన్నారు. హైకోర్టులో గిరిజన వ్యతిరేకులు వేసిన పిల్ కు వ్యతిరేకంగా పోరాడుదాం గిరిజనులు అందరం కలిసి హక్కులు సాధించుకుందాం అని అన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశం లో తీర్మానాలు ఎస్టిలకు 10 శాతం రిజర్వేషన్ కచ్చితంగా అమలు చేయాలి. జీవో 3 ను అమలు చేసి ఏజెన్సీ ప్రాంతం వారికి న్యాయం చేయాలి, తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన గిరిజనులకు ప్రభుత్వం ఆదుకోవాలి, గిరిజన ప్రజా ప్రతినిధులు నోరు విప్పాలి, చట్టసభల్లో ఎంపీలు ఎమ్మెల్యేలు 10 శాత రిజర్వేషన్ కోసం ఉద్యమించాలి, రాష్ట్రస్థాయిలో ఐక్య ఉద్యమాన్ని ఉధృతం చేయాలి, ప్రభుత్వం గిరిజనుల పక్షాన ఉండి జీవో 3 మరియు 33 లను కాపాడాలి. ఈ కార్యక్రమంలో వైరా మాజీ ఎమ్మెల్యే చంద్రావతి బాయి బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు బానోతు రవి కుమార్ నాయక్, ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బక్సి నాయక్ వారు గిరిజన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు కిసాన్ నాయక్, ఎన్ టీవీఎస్ రాష్ట్ర అధ్యక్షులు రామన్న నాయక్ సంఘ నేతలు విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సరోజినీ వృధాశ్రమంలో ఘనంగా జన్మదిన వేడుకలు



**భద్రాచలం, విశాలభారతి:** ప్రముఖులు ,అంతర్జాతీయ ఫోటోగ్రాఫర్ "క్లాసిక్ షరీఫ్ "చేతుల మీదుగా వృద్దులకు పాలు ,పండ్లు ,బ్రేడ్స్ పంపిణి చేశారు. అనంతరం "క్లాసిక్ షరీఫ్" మాట్లాడుతూ చేతన మీసేవ నిర్వాహకులు భూక్యా రంజిత్ నాయక్ కుమారుడు "జెస్సి 'పుట్టినరోజు వేడుక సరోజినీ ఆశ్రమం నందు వృద్ధాప్యంలోని వృదుల మధ్య జరుపుకో వడం వారు వారి సొంత మనసులా భావించి ఆనంద పరవశులు అయ్యారని ఇది నాకు చాలా సంతోషాన్ని కలిగించిందని ఆయన అన్నారు. సరోజినీ వృధాశ్రమం వారు వృద్ధులను మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో వారికి సేవ చేయడం అభినందనీయమని అన్నారు పట్టణ ప్రజలు మన ఇళ్లలోని జరుపుకునే శుభకార్యాలకు సరోజినీ ఆశ్రమానికి కూడా మీకు తోచిన సహాయం చేయాలరని అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ నాయక్ ,మథర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల మురళి ,చేతన మీసేవ నిర్వాహకులు రంజిత్ నాయక్ భూక్యా పాల్గొన్నారు.

# బిర్సా ముండా జీవితం ఆదర్శం

▶▶ పూనెం వీరభద్రం




**భద్రాచలం, విశాలభారతి:** భగవాన్ బిర్సా ముండా 124 వ వర్ధంతి సందర్భంగా భద్రాచలం ఆదివాసి సమితి (BAS)కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పాత మార్కెట్ లోని ఆయన చిత్ర పటా నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి ధిగా హాజరైన సంఘం ముఖ్య సలహాదారు పూనెం వీరభద్రం మాట్లాడుతూ భగవాన్ బిర్సా ముం డా అతి చిన్న వయసులోనే ఆదివాసి ముండా జాతిని చైతన్య పరిచి ఝార?ండ్, బీహార్ ప్రాంతాలో బ్రిటీష్ వారిపై స్వాతంత్ర పోరాటం చేసి 22 సంవత్సరాలకే మరణించడం జరిగి ందని, వారి పోరాట పటిమ నేటి తరం యువతకి ఎంతో ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ పై ఆరోపణలు సరికాదు



**భీమదేవరపల్లి : విశాల భారతి :** పార్లమెంటు ఎన్నికలలో ఓడిపోయామనే మనస్తాపంతో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి రాష్ట్ర బీసీ సంక్షే మ, రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పై లేనిపోని ఆరోపనలు చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు పచ్చునూరి కరుణాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం మండల కేంద్రంలో మాట్లాడుతూ.. ఎన్టీపీసీ నుండి వస్తున్న బూడిద లారీలను హుజురాబాద్ లో ఆపి ఓవర్ లోడుతో నడుస్తున్నాయని, 32టన్నుల కంటే అధిక లోడ్ చేసి నడుపుతున్నారని, మంత్రి పొన్నం ప్రభాకర్ కుముడుపులు ముడుతున్నాయని అసత్యపు ఆరోపణలు చేయడాన్ని కర్ణాకర్ ఖండించారు. వెంటనే బేషరతుగా పొన్నం ప్రభాకర్ కి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, ఆనందం, మొగిలి సదానందం, రాకేష్ సింహాద్రి శ్రీనివాస్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టియుటిఎస్ జిల్లా కౌన్సిల్ సమావేశం




**చౌటుప్పల్, విశాలభారతి:** పట్టణ కేంద్రంలోని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం 78వ ఆవిర్భావ దినోత్స వం పురస్కరించు కొని స్థానిక ఎస్టియు భవనం నందు సంఘ పథకాన్ని జిల్లా అధ్యక్షులు కల్లూరి రమేష్ ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల హక్కులు సమ స్యల పరిష్కారం కోసం నిజాం ప్రభుత్వ కాలంలో కామ్రేడ్ మాగద్దుమ్ మొయినుద్దీన్ నాయకత్వంలో 1947లో ఏర్పాటైన మొట్టమొదటి ఉపాధ్యాయ సంఘం ఎస్టీయూ సంఘం అని ఆయన అన్నారు. ఉపాధ్యాయ లోకానికి పిఆర్సిడిఎ పెన్షన్లను సాధించిపెట్టిన సంఘం ఎస్టియు అని కొని యాడారు. ఎస్టియు ముందు తరం నాయకులైన కాళోజి ప్రొఫెసర్ జయశంకర్ పూర్వ ఎమ్మెల్సీలైన వాణి విజయ రామారావు రామ్మూర్తి మొదలైన నాయకులు అడుగు జాడలలో పయనిస్తూ సంఘ బలోపేతానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా ప్రతిన పూనా రు. అదేవి ధంగా పెండింగ్ పి ఆర్ సి పి ఏ బకాయిలు 3డీఏల విడుదల పిఆర్సి నివేదికను తక్షణమే తెప్పించుకొని అమలు చేయాలని నాయకులకు డిమాండ్ చేశారు. పాఠశాలలో పేపర్లు స్కావెంజర్స్ ను నియమించాలని ప్రతి పాఠశాలకు ఉచిత విద్యుత్ కల్పించాలని కోరారు.

# మల్లన్నకు పట్టం కట్టిన పట్టభద్రులు

▶▶ ప్రశ్నించే గొంతుగా చట్టసభలోకి వెళ్లడం హర్షించదగ్గ విషయం.

▶▶ తీన్మార్ మల్లన్న గెలుపు యువతకు స్పూర్తిదాయకం

▶▶ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ముల్కూరి వీరారెడ్డి



**బయ్యారం, విశాలభారతి:** మండలం కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సెంటర్లో, పట్టభద్రుల ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న భారీ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా తీన్మార్ మల్లన్న టీం సభ్యుల ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి సంబరాలు చేశారు. తీన్మార్ మల్లన్న గెలుపును ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ముల్కూరి వీరారెడ్డి, తీన్మార్ మల్లన్న టీం జిల్లా సభ్యులు తుడుం రాజేష్ మాట్లాడుతూ మల్లన్న ఒక వ్యక్తి కాదు ఆయన ఒక శక్తి అన్నారు. నిరాడంబరుడు నిగర్వి నిత్యం బడుగు బలహీన వర్గాల పక్షాన కొట్లాడి వారికి తగు న్యాయం చేసేంతవరకు ఆలు పెరగని పోరాటం చేసిన ధిక్కార దిశాలి అని వారు పేర్కొన్నారు. తీన్మార్ మల్లన్న గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ కేసీఆర్ వారి కుటుంబ పాలనకు వ్యతిరేకంగా నిరంతరం పోరాడి వారి పాలనను కూకటివేర్లతో సహా పెకలించడంలో మల్లన్న క్రియాశీలక పాత్ర పోషించారని వారన్నారు. గత ప్రభుత్వం టిఆర్ఎస్ చేస్తున్న అవినీతి అక్రమాలను ఎప్పట ికప్పుడు, తన క్యూ న్యూస్ వేదికగా ప్రజలకు తెలిసేలా చేసి సామాన్య ప్రజలను సైతం చైతన్య పరిచారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్త కథనాలు ప్రచురిస్తు న్నాడని ప్రజలంద౯రికీ తమ అసమర్ధ పాలన గురించి అవగాహన కల్పిస్తున్నాడని అసహనానికి గురైన గత బిఆర్ఎస్ ప్రభుత్వం మల్లన్న పై ఎలాంటి ఆధారం లేకుండా అనేక అక్రమ కేసులు పెట్టి జైలు పాలు చేశారు. అనేక సందర్భాల్లో ఆయన క్యూ న్యూస్ ఆఫీస్ పై దాడి చేసి ఆఫీస్ పరికరాలన్నీ ధ్వంసం చేసిన ఇవే వీ లెక్క చేయని మల్లన్న బడుగు బలహీన వర్గాల పక్షాన నిలబడి టిఆర్ఎస్ ప్రభుత్వం అవలంబిస్తున్న నియంతృత్వ పాలనను అంతమొందించాలనే ఉద్దేశంతో నాటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇండిపెండెంట్ గా పోటీకి దిగారు. కానీ అప్పటికి అధికారంలో ఉన్న టిఆర్ఎస్ అధికార మదంతో మల్లన్న గెలవకూడదని కొన్ని కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి క్రాస్ ఓటింగ్ జరిపించి మల్లన్న ఓడించారని వారు మండి పడ్డారు. మల్లన్న పడి లేచిన కెరటంలాగా అదే బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిపై ఈ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలుపొందడం ఎంతో సంతోషదాయకమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తమ్మిశెట్టి రాందాస్, సంకు సత్తిరెడ్డి, తగిరె వెంకటరెడ్డి, నుద్దునూరు లింగయ్య, నాగరాజు,తీన్మార్ మల్లన్న టీం సభ్యులు, నిరుద్యోగ యువత తదితరులు పాల్గొన్నారు.

# అసత్య ఆరోపణలు చేస్తే తరిమికొడతాం

● ఎమ్మెల్యే మందుల సామేల్ ఆదరణను ఓర్వలేకే దుష్ప్రచారాలు
● మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్

**నూతనకల్, విశాలభారతి:** తుంగతుర్తి నియోజకవర్గంలో శాసనసభ్యులు మందుల సామేల్ ఆదరణ రోజు రోజుకూ పెరుగుతుండడంతో ఓర్వలేకే ఎమ్మెల్యే మందుల సామేల్ పై అనేక దుష్ప్రచారాలు జరుగుతున్నాయని మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్ అన్నారు. ఆదివారం ఎర్రపహాడ్ గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల మన్ననలను పొంది అత్యధిక భారీ మెజారిటీతో గెలవడంతోపాటు ఇటీవల జరిగిన పార్లమెంటు నియోజకవర్గం ఎన్నికల్లో కూడా తుంగతుర్తి నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీ ఓట్లను సాధించడంతో వారి ఆదరణను ఓర్వలేకే అనేక దుష్ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. జాజిరెడ్డిగూడెం, వంగమర్తి నుండి ఇసుక రవాణా చేస్తున్నారనేది అవాస్తవమని, అక్కడనుండి ఇసుకను ప్రభుత్వ అనుమతితోనే యాదాద్రి థర్మల్ ప్లాంటు, ఖమ్మం మున్నేరు వాగు సేఫ్టీ వాల్ నిర్మాణానికి కావలసిన ఇసుకను ఇక్కడి నుండి తీసుకు వెళుతుండడం వాస్తవమని,అది తెలియని కొందరు వ్యక్తులు ఎమ్మెల్యే పై వారి ఇష్టం వచ్చిన రీతిలో దుష్ప్రచారాలు చేయడం సరికాదని అన్నారు. ఇటు నియోజకవర్గంలో అటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానంలో మంచి పేరు ప్రఖ్యాతలు కలిగిన ఎమ్మెల్యే పై ఇలాంటి అసత్య ఆరోపణలు చేయడం తగదని ఇకనైనా నిజా నిజాలు తెలుసుకొని మాట్లాడాలని లేనట యితే వారి అభిమానులుగా మేము ఊరు కోబోమని ఎమ్మెల్యే పై దుష్ప్రచారాలు చేస్తున్న వారిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇరుగు కిరణ్, బంటు క్రాంతి, బోల్క సైదులు, చిర్ర శ్రీనాథ్ గౌడ్, అనంతుల మహేష్ గౌడ్ ,మూడ్ మోహన్ నాయక్ , బంటు బద్రి, కొరివి గంగయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు ఉత్తమ సేవలందించాలి



**వనపర్తి విశాల భారతి:** విద్య, వైద్యలో రాణించి పేద ప్రజలకు ఉన్నత వైద్య సేవలు అందించాలని టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు గుండ్రాతి మధు గౌడ్, సీనియర్ జర్నలిస్టు నేషనల్ కౌన్సిల్ మాజీ సభ్యులు మల్యాల బాలస్వామి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ లో జర్నలిస్ట్ మాధవరావు, సుధా జ్యోతి దంపతుల కూతురు ప్రణతి సిందేను టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా జర్నలిస్ట్ యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజ సేవలో జర్నలిస్టు పాత్ర పోషిస్తున్న మాధవరావు కూతురు ప్రణతి సిందే ఇటీవల విడుదలైన నీట్ పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎంబిబిఎస్ సీటు సాధించడం ఆనందంగా ఉందన్నారు. జర్నలిజం లో ఉన్న ప్రతి ఒక్కరు తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ యూనియన్ నాయకులు యాకూబ్, లక్ష్మణ్, మహమ్మద్ ఖలీల్, గంధం దినేష్, కుమార్, మల్లికార్జున్, తరుణ్, విద్యార్థిని తల్లిదండ్రులు మాధవరావు సిందే, సుధా జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తిలో అవినీతి అక్రమాలకు తావులేదు

▶▶ నియోజకవర్గానికి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం ▶▶ ఎమ్మెల్యే మందుల సామేలు

**శాలిగౌరారం ,విశాలభారతి:** తుంగతుర్తి నియోజకవర్గంవర్గంలో అవినీతి అక్రమాలకు తావులేదని ప్రజలు కోరుకుంటున్న ప్రజా పాలన చేస్తానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు.ఈ సందర్భంగా ఆదివారం శాలిగౌరారం మండల కేంద్రంలో ఏర్పాటు విలేఖరుల సమావేశంలో సామేల్ మాట్లాడుతూ తాను చేసే అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కొంతమంది పని గట్టుకొని ఇష్టాను సారంగా ప్రచారం చేస్తున్నారన్నారు. వంగమర్తి ,ఇటుకుల పాడు మూసీ నది నుంచి ఇసుక తరలింపు ప్రభుత్వం అనుమతి తోనే నడుస్తుందని,తనకు ఎలాంటి ప్రమేయం లేదన్నారు. ఎన్నికల ముందు చెప్పినట్లే తాను ఎమ్మెల్యే గా ఉన్నన్ని రోజులు అక్రమ ఇసుక రవాణా ను ఎట్టి పరిస్థితి లో అనుమనతించేది లేదన్నారు. వంగమర్తి నుంచి ఇసుక తరలింపు ప్రభుత్వ GO కాపీ ని విలేకరులకు చూపిచారు భువనగిరి ఎంపీ గా చామల కిరణ్ కుమార్ రెడ్డి ని, ఎమ్మెల్సీ గా తీన్మార్ మల్లన్నను అధిక మెజార్టీ తో గెలిపించిన తుంగతుర్తి ప్రజలకు ఎమ్మెల్యే సామేల్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు అన్నేబోయిన సుధాకర్, సీనియర్ నాయకులు పాదూరి శంకర్ రెడ్డి, చాడ సురేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ రహదారిపై దోపిడీ

● దంపతులను కొట్టి బంగారం దోపిడి ● కారులో నిద్రిస్తుండగా ఘటన



**చిట్యాల, విశాలభారతి:** జాతీయ రహదారి 65 పై కారు ఆపి నిద్రిస్తున్న దంపతు లపై దాడి చేసి నగలు దోపిడీ చేసిన ఘటన చిట్యాల మండ ల పరిధిలో జరిగింది. పోలీ సులు తెలిపిన వివరాల ప్రకా రం తూర్పుగోదావరి జిల్లా అమలాపురం మండలానికి చెందిన పల్లెపు పంచాక్షరి అతని భార్య అఖిల వారి కుమారుడు ధేవంశ్ లు వారి స్వగ్రామం తోట్ల పాలెం గ్రామం నుండి హైదరాబాద్ కు **TS08JJ**8887 నెంబర్ గల బొలెరో కార్ లో బయలుదేరి 8వ తేది ఆదివారం తెల్లవారు జామున అందాజ 2.30 గంటలకు పెద్ద కాపర్తి గ్రామ శివారులో కి వచ్చాక కొద్ది సేపు విశ్రాంతి కొరకు నేషనల్ హైవే-65 పక్కన గల సర్వీస్ రోడ్డు లో కారు పక్కకు ఆపుకొని కారు డోర్ లు లాక్ చేసుకొని నిద్రిస్తున్న సమయంలో ఇద్దరు వ్యక్తులు "టి" షర్ట్ లు ధరించి ముఖానికి మాస్క్ ధరించి వచ్చి పెద్ద బండ రాయితో కారు అద్దాలు పగులగొట్టి అందులో నిద్రిస్తున్న దంపతులని కారులోంచి బయటికి లాగి వాళ్ళపై రాళ్ళతో దాడి చేసి వాళ్ళను కొట్టి,పంచాక్షరి మెడలోని 20 గ్రా.ల బంగారు ఆభరణాలు, అఖిల మెడలోని మూడు తులాల బంగారు పుస్తెల తాడు దోచుకొని వెళ్లడం జరిగిందని బాధితుని చెల్లె పల్లెపు శృతి, ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాబరీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి. సైదాబాబు తెలిపారు. ఎస్పీ వెంట డీఎస్పీ శివరాంరెడ్డి, సిఐ రాఘవ రెడ్డి తదితరులు ఉన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**శాలిగౌరారం,విశాలభారతి:** పెర్కకొండారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 2003-2004 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాఠశాల ఆవరణలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా 20 ఏళ్ల తరువాత కలుసుకున్న వారు పాత జ్ఞపకాలను నెమరు వేసుకున్నారు. వారి కుటుంబాల యొక్క యోగ క్షేమాలను అడిగి తెలుకొని ఆనందం వ్యక్తం చేసుకున్నారు. తమకు విద్యబుద్దులు చెప్పిన అప్పటి గురువులను సన్మానించుకున్నారు. అప్పటి ఉపాధ్యాయులు వీరారెడ్డి, శాంబయ్య, సత్తయ్య, విద్యాసాగర్, గోపాల్, ఫిరోజ్, యాదప్రియ, విజయలక్ష్మి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయి

● గ్రామీణ యువత క్రీడలపై మక్కువ పెంచుకోవాలి
● రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



**కల్వకుర్తి విశాల భారతి :** క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని, గ్రామీణ యువత క్రీడలపై మక్కువ పెంచుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణంలోని మినీ స్టేడియంలో సీనియర్ క్రీడాకారుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కల్వకుర్తి ప్రీమియర్ లీగ్ సీజన్ -3 క్రికెట్ టోర్నీను ఆదివారం గోలి శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. అనంతరం ఉమ్మడి జిల్లా నుంచి క్రికెట్ పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులను పరిచయం చేసుకొని బాలాజీ బుల్స్, జెసి జైంట్స్ మధ్య జరుగుతున్న మ్యాచ్ కు టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడల్లో రాణించాలని అన్నారు. కేపీఎల్ టోర్నీకు తన వంతు సహాయ సహకారాలు అందించడంతో పాటు ప్రతిభా గల గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సహిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ తలకొండపల్లి వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, జి ఎస్ ఆర్ యువసేన సభ్యులు, కేపీఎల్ నిర్వాహకులు నాగేష్, జహీర్, హరికిషన్ శర్మ, శ్రీనివాసులు, మూర్తి, చిన్న, బాలు, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుకను గెలిపించారు



**భీమదేవరపల్లి : విశాల భారతి :** వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్నని గెలిపించిన పట్టభద్రులకు తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ ధన్యవాదాలు తెలిపారు. మండల కేంద్రంలో ఆదివారం వారు మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న చావు నోట్లో తలపెట్టి యుద్ధం చేసినవాడు, నిరుద్యోగుల గుండె చప్పుడై ప్రశ్నించినవాడు. కాంగ్రెస్ పార్టీ మాత్రమే నిరుద్యోగులకు న్యాయం చేస్తుందన్నారు. మల్లన్న గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి అంబేద్కర్ రాష్ట్ర కమిటీ పక్షాన జై భీం లు తెలిపారు. ఈ సమావేశంలో లక్ష్మణ్ నాయక్, జయపాల్ సంపత్ జగదీష్ పాల్గొన్నారు.

# రామోజీరావుకు నివాళులర్పించిన జర్నలిస్టులు



**భీమదేవరపల్లి విశాల భారతి :** మీడియా దిగ్గజం, ఈనాడు గ్రూపు సంస్థల చైర్మన్, పద్మవిభూషణ్ రామోజీరావు మృతి పట్ల మండలం లోని రాజకీయ నాయకులు, జర్నలిస్టులతో పాటు అభిమానులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆదివారం అంబెడ్కర్ సెంటర్ లో రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి జర్నలిస్టులు నివాళులర్పించారు. పత్రికా రంగంలో తనదైన ముద్ర వేసిన రామోజీ సేవలను కొనియాడారు.

# ఇలవేల్పు స్వామివారికి పల్లకి సేవ..

● శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**చిగురుమామిడి, విశాల భారతి:** ఎంతో చారిత్రాత్మకమైన సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తమ ఇలవేల్పు అయిన శ్రీవెంకటేశ్వర స్వామికి పల్లకి సేవను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హుజురాబాద్ కు చెందిన తిరునగరి తిరుమలేష్ సునీత దంపతులు వారి కుటుంబ సభ్యులతో పాటు బంధుమిత్రులతో కలిసి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీవెంకటేశ్వర స్వామి ప్రతిమలను పూలమాలలతో అందంగా అలంకరించి అర్చకులు శేషం నరసింహ చార్యులు, శేషం నవీన్ చార్యులు స్వామివారికి తలియరాదన, పల్లకి సేవను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పవన్, నక్షత్ర,పరాకుశం శ్రీనివాస స్వామి, ప్రదీప్,పరాకుశం చత్రపతి, చైతన్య,రేపల్లె జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



# కాలనీల అభివృద్ధికి... సంపూర్ణ సహకారం



▶▶ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
▶▶ గోశాల సందర్శించిన ఎమ్మెల్యే


**పటాన్ చెరు(అమీన్ పూర్),విశాలభారతి:** అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని కాలనీల అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయిస్తూ, ప్రగతి పథంలో ముందుకు వెళుతున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని ఎన్ఆర్ఐ ఆనంద్ నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన కాలనీ సంక్షేమ సంఘం కమ్యూనిటీ హాల్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శర వేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. సంక్షేమ సంఘం భవనానికి సంపూర్ణ సహకారం అందించిన మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ ను అభినందించారు. అనంతరం.. బీరంగూడలోని గోశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, కౌన్సిలర్లు, కో ఆప్షన్స్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కిషన్ రెడ్డి, బండికి బంపర్ ఆఫర్

- తెలంగాణ నుంచి ఆ ఇద్దరికీ ప్రాతినిధ్యం
- రాష్ట్రాభివృద్ధికి నిధులు కావాలంటూ రిక్వెస్ట్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో :** పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి మరోసారి ఘన విజయం సాధించిందని సంగతి తెలిసిందే. వరుసగా మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోదీ నేడు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. రాష్ట్రపతి భవన్‌లో ఈరోజు రాత్రి 7- 8 గంటల మధ్య ప్రమాణ స్వీకారం ఉండనుంది. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు వివిధ దేశాధినేతలు ఇప్పటికే దేశ రాజధాని ఢిల్లీకి చేరుకున్నారు. ఇక మోదీతో పాటు దాదాపు 30 మంది కేంద్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు సమాచారం. తెలుగు రాష్ట్రాల నుంచి ఐదుగురుకి మోదీ కేబినెట్‌లో బెర్తులు ఖరారయ్యాయి. తెలంగాణ నుంచి మాజీ మంత్రి కిషన్ రెడ్డికి మరోసారి అవకాశం కల్పించారు. ఇక బండి సంజయ్ కూడా జాక్‌పాట్ కొట్టారు. మోదీ మంత్రివర్గంలో సంజయ్‌కు చోటు దక్కింది. సాయంత్రం మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేయాలంటూ ఇద్దరి నేతలకు ఉదయం పీఎంవో నుంచి ఫోన్ కాల్ వచ్చింది. దీంతో కాసేపటి క్రితం ఢిల్లీలోని కిషన్ రెడ్డి నివాసం నుంచి బండి సంజయ్ ఒకే కారులో ప్రధాని నివాసానికి బయలుదేరారు. ముందుగా అక్కడ జరిగే తేనేటి విందుకు



కిషన్‌రెడ్డి, బండి

సంజయ్ హాజరై ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వెళ్లనున్నారు.
2019లో తొలిసారి పార్లమెంట్‌కు ఎన్నికైన ఆయన మోదీ మంత్రివర్గంలో తొలుత కేంద్ర హోంశాఖ సహాయమంత్రిగా పదవి దక్కించుకున్నారు. ఆ తర్వాత మంత్రివర్గ విస్తరణలో పదోన్నతి పొంది కేబినెట్ మంత్రి అయ్యారు. ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి, పర్యాటక సంస్కృతికశాఖ మంత్రిగా పని చేశారు. ఈ ధపా 49 వేల మెజార్టీతో సికింద్రాబాద్ నుంచి రెండోసారి ఎంపీగా ఎన్నికై కేంద్రమంత్రిగా మరోసారి ప్రమాణస్వీకారం చేసేందుకు రెడీ అయ్యారు. ఇక బండి సంజయ్ 2019 ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ స్థానం నుంచి విజయం సాధించారు. ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా పగ్గాలు చేపట్టి పార్టీని నడపించారు. అనంతరం బీజేపీ కేంద్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఆయన కూడా రెండోసారి కరీంనగర్ స్థానం నుంచి ఎంపీగా ఎన్నికై.. కేంద్రమంత్రిగా ప్రమాణస్వీకారం చేసేందుకు సిద్ధమయ్యారు. ఏపీ నుంచి రామ్మోహన్ నాయడు, పెమ్మసాని చంద్రశేఖర్ (టీడీపీ) భూపతిరాజు శ్రీనివాస్ వర్మ (బీజేపీ) కేంద్రమంత్రులుగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

# అక్షర యోధుడికి అశ్రునివాళి

▶▶ ఈనాడు గ్రూప్ అధినేత రామోజీరావు మృతికి

ఏఐవైఎఫ్ జిల్లా సమితి ఘన నివాళి



**పాలకీడు, విశాలభారతి:** ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత, పద్మవిభూషణ్ అవార్డు గ్రహీ త రామోజీరావు అనారోగ్యంతో నేడు తుది శ్వాస విడిచారని, వారి అకాల మరణా నికి చింతిస్తూ సంతాపాన్ని ప్రకటిస్తున్నామని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) సూర్యా పేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను తెలిపా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామోజీరావు తెలుగు భాషా సంస్కృతికి అభ్యున్నతికి ఈనాడు దినపత్రిక ద్వారా పెద్దపీట వేశారని గుర్తు చేశారు. సహజ పదకోశాలతో అన్యాయానికి గురవుతున్న అనేక మంది ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిస్కారానికి పత్రిక ద్వారా అవిరా ళంగా కృషి చేశారని వారు అన్నారు. అభ్యుదయ వాదిగా వారు కృషి చేశారన్నారు. వారి మరణం తెలుగు రాష్ట్రాలకు తీరని లోటు అని అభిప్రాయ పడ్డారు.

# బొడ్రాయి వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే



**చిట్యాల, విశాలభారతి:** పెద్దకాపర్తి గ్రామంలో బొడ్రాయి తృతీయ వార్షికోత్సవ ఘనంగా నిర్వహించడం జరిగింది. వేడుకల్లో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ గ్రామంలోని గ్రామ దేవతల పండగలు నిర్వహించడం ఆనందంగా ఉందని దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో చామల శ్రీనివాస్, చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటి చిన్న వెంకటరెడ్డి, మాజీ ఏఎంసీ కాటం వెంకటేశం,పోకల దేవదాసు,కందిమల్ల శిశుపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మీ నరసింహ, తిరుమలనాథ స్వామి దేవస్థానం చైర్మన్ ఓర్సు రాజు,జడల చిన్న మల్లయ్య, అంతటి వెంకటేశం, అంతటి నరసింహ, అద్దెలలింగారెడ్డి, తెల్సూరి సైదులుపాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**పటాన్ చెరు,విశాలభారతి :**పటాన్ చెరులోని సరస్వతి శిశుమందిర్ పాంశాలలో చదివిన 2001-2002 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం రామచంద్రపురం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఆచార్యులు దామోదర్ రెడ్డి, ఉపాధ్యాయులు స్వరూపరాణి, మంగమ్మ, వరలక్ష్మి పరమేశ్వరి శ్రీధర్ రెడ్డి, పూర్వ విద్యా ర్థులు రామానంద్ గౌడ్, బాలకృష్ణ, సంతోషి, లావణ్య, శీను, మురళి, పాలొన్నారు. ఈ సందర్భంగా పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# ప్రజల భాగస్వామ్యంతో పరిసరాల పరిశుభ్రత




**పటాన్ చెరు,విశాలభారతి:** ప్రజలందరి భాగస్వామ్యంతోనే పరిసరాల పరిశుభ్రత సాధ్యమని తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని తేనె గ్రీన్ ఆర్మీ వాలంటీర్స్ ఆధ్వర్యంలో చెరువు పరిసరాలను శుభ్రం చేశారు. ప్రజలంతా ఐక్యంగా ఉండి వారి పరిసరాలను శుభ్రం చేసుకుంటే ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ నైబర్ వుడ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ఈశ్వరి గారి రమణ, అసోసియేషన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రూప్ 4 షార్ట్ లిస్ట్ రిలీజ్

▶▶ 23,999 మంది ఎంపిక ▶▶ సర్టిఫికెట్ వెరిఫికేషన్

▶▶ రాష్ట్రంలో రెండు కేంద్రాల్లో.. ▶▶ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్, పొట్టి శ్రీరాములు వర్సిటీలో ▶▶ ఈనెల 13 నుంచి వెబ్ ఆప్షన్లకు అవకాశం

▶▶ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వెల్లడి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో :** గ్రూప్ 4 షార్ట్ లిస్ట్ ను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధికారులు ఆదివారం రిలీజ్ చేశారు. మొత్తం 23,999 మందిని సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కు ఎంపిక చేశారు. కాగా ఈనెల 13 నుంచి వెబ్ ఆప్షన్లు ఇచ్చుకునేందుకు అవకాశం కల్పించారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ కు రాష్ట్రంలో రెండు సెంటర్లను ఏర్పాటు చేశారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయంతో పాటు నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో రెండు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ కు కావాల్సిన డాక్యుమెంట్లను సిద్ధం చేసుకోవాలని స్పష్టంచేశారు. ఇదిలా ఉండగా గతేడాది తెలంగాణలో 8,180 గ్రూప్-4 పోస్టుల భర్తీకి టీఎస్పీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశారు. జులైలో గ్రూప్-4 పరీక్షలను నిర్వహించారు. ఈ పరీక్షకు మొత్తం 9,51,205 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. అందులో 7,61,198 మంది పరీక్ష రాశారు

# హైదరాబాద్ను ఏఐ రాజధానిగా మార్చడమే లక్ష్యం : మంత్రి శ్రీధర్‌బాబు



**విశాలభారతి,వెబ్ డెస్క్ :** రాష్ట్రంలో ఐటీ, పరిశ్రమల అభివృద్ధి కోసం ఆవిష్కరణలను ప్రోత్సహించి, శ్రామిక శక్తి నైపుణ్యాలను పెంపొందించే విధానం ద్వారా ఉపాధి అవకాశాలను సృష్టించవచ్చని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. అమెరికాలోని అట్లాంటాలో జరిగిన ఆటా (%ూూూ%) బిజినెస్ సెమినార్‌లో పాల్గొని ఆయన మాట్లాడారు. పెద్ద పరిశ్రమలకే పరిమితం కాకుండా మధ్య, చిన్న తరహా పరిశ్రమలను ఆహ్వానించటం ద్వారా వృద్ధిని సాధించవచ్చని ఆయన తెలిపారు.రాష్ట్రంలో సమ్మిళిత అభివృద్ధిని సాధించడానికి విద్య, ఆరోగ్య మౌలిక సదుపాయాలకు సంబంధించిన మెరుగైన ప్రభుత్వ విధానాలు రూపొందిస్తున్నామని వెల్లడించారు. హైదరాబాద్ను ఏఐ రాజధానిగా మార్చాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా పారిశ్రామికాభివృద్ధిని సాధించేందుకు వ్యాపార వేత్తలను ఆహ్వానిస్తున్నామన్నారు. సెప్టెంబర్ 2024లో జరిగే గ్లోబల్ ఏఐ సమ్మిట్‌కు అమెరికన్ ఇండియన్ డయాస్పోర్స్ను ఆహ్వానిస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

# అపూర్వ కలయిక.. అద్వితీయ వేడుక



- పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం
- 30 ఏళ్ల అనంతరం ఒకే వేదికపై పూర్వ విద్యార్థులు

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం హైదరాబాదులోని కర్మన్ఘాట్ సితార హోటల్లో ఘనంగా జరిగింది. యాచారం మండల పరిధిలోని చిన్నతుండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993-94 సంవత్సర 10వ తరగతి బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్ననాటి విద్యాబుద్ధులు చెప్పిన గురువులను పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. పూర్వ విద్యార్థులంతా గురువుల యోగ క్షేమాలను ఆప్యాయంగా పలకరించారు. 30 ఏళ్ల అనంతరం వారంతా ఒకే వేదికపై దర్శనమివ్వడంతో వారి సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. పూర్వ విద్యార్థులంతా వారి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారి కుటుంబ స్థితిగతులను ఒకరి నొకరు ఆప్యాయంగా, అనురాగంతో ముచ్చటించారు. వారు చదువుకున్న గడిచిన రోజులను మరోసారి గుర్తు చేసుకుని సంతోషించారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పండుగలాగా జరిగింది. పూర్వ విద్యార్థుల్లో ఎవరికి ఆపద వచ్చిన కొండంత అండగా నిలబడతామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు ప్రముఖ కార్టూనిస్ట్ జక్కుల వెంకటేష్, అంకని ఈశ్వర్, బి వెంకటేశ్వర్లు, వై ఆంజనేయులు, ఎస్ రాజేష్, ఏ రాజిరెడ్డి, యశోద, ప్రతిభ, శ్రీమన్నారాయణ, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# టిపిసిసి పటాన్ చెరు నియోజకవర్గ లీగల్ సెల్ కన్వీనర్ గా శివకృష్ణ

▶▶ అభినందించిన కాట శ్రీనివాస్ గౌడ్



**పటాన్ చెరు,విశాలభారతి:** టిపిసిసి పటాన్ చెరు నియోజకవర్గ లీగల్ సెల్ కన్వీనర్ గా అమీన్ పూర్ మున్సిపాలిటీ కి చెందిన శివకృష్ణ నియమితులయ్యారు. టీపీసీసీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ పటాన్ చెరు నియోజకవర్గ లీగల్ సెల్ కన్వీనర్ గా శివక్రిష్ణను నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. నియమితులైన సందర్భంగా శివకృష్ణ పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ శివకృష్ణను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



# ఉద్యమకారులకిచ్చిన హామీలు నెరవేర్చాలి

**తుర్కయంజాల్,విశాలభారతి:** తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రె స్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని టీయూఎఫ్ నేతలు కోరారు. తుర్క యంజాల్ లో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం మున్సిపాలిటీ అధ్య క్షుడు నక్క జంగయ్య గౌడ్ విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ఇచ్చి న హామీ మేరకు 250గజాల ఇంటి స్థలం ఇవ్వాలని అన్నారు. ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయా లన్నారు. ప్రతి ఒక్క ఉద్యమకారుడికి గుర్తింపు కార్డు ఇవ్వాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోని అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని నమ్ముతున్నామ్మన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు గడ్డం ప్రకాష్, విక్రమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# సెల్ఫోన్లో.. బాల్యం బందీ!



**విశాల భారతి, ఎడిటోరియల్**

పుట్టినప్పటి నుంచి అమ్మ సాంగత్యంలో మాటలు, నాన్న చేయి పట్టుకుని అడుగులు వేయడం నేర్చుకునే బాబు, పాప ఇప్పుడు తల్లిదండ్రులకు కాకుండా సెల్ఫోన్కు దగ్గరవుతున్నారు. పిల్లవాడు ఏడిస్తేవాడు ఏది ఇస్తే ఏడ్చుమానేస్తాడో అదే ఇస్తున్నారు. అదేంటో అందరికీ తెలిసిందే. సెల్ఫోన్ ! పైగా మా అబ్బాయి ఫోన్ ఆఫ్ చేసి ఆన్ చేస్తాడు.. ఆటలు ఆడతాడు. .. మాకు కూడా చేతకాదు.. ఎన్ని తెలివి తేటలో అంటూ తల్లితండ్రులు తమ పి ల్లల గురించి చెబుతూ మురిసిపోతున్నారు. సోషల్ మీడియాతో ఎన్ని ప్రయో జనాలున్నాయో... దుష్ఫలితాలు అంతకు మించి ఉన్నాయన్నది వాస్తవం. ఇప్ప టీ అనేక సంస్థలు వెల్లడించిన విషయం తెలిసిందే. అయితే ఈ మాధ్యమాల ఉచ్చులో బాల్యం బందీ అవుతున్నది. ఇదే పెద్ద ప్రమాదమంటున్నారు నిపుణు లు. రెండేళ్ల లోపు చిన్నారులు సైతం ఫోన్ కు అలవాటు పడటం వలన మాటలు ఆలస్యానికి కారణాలుగా వీటిని నిర్ధారించారు.

పుట్టినప్పటి నుంచి రెండేళ్ల లోని %జీ% ప్రతి చిన్నారిలోనూ ఒకనిమిషానికి ఏడు వేల న్యూరాన్లు ఒకదానికి ఒకటి సంబంధం ఏర్పర్చుకుంటున్నాయి. ఇది ఏర్పర్చుకున్న సమయంలో అవి మెద దులో వినికిడి శక్తికి, మాట్లాడటానికి అవసరమైన వాటిని అభివృద్ధి చేస్తాయి. ఈ రెండేళ్లలోపే అవి పెరిగే క్రమంలో అతడు చూస్తున్న దానిని గ్రహించాలనే ప్ర యత్నం చేస్తాడు. ఈ క్రమంలో ట్ ఫోన్ ఇస్తే ఫోన్లో వినపడే మాటలు వింటా స్పీచ్ డు. కానీ పెదాల కదలికలను గుర్తించలేదు. దీంతో వినికిడి శక్తి మామూలుగానే ఉంటుంది. కాని దానిని మాటలుగా మార్చే ప్రక్రియ ఎదగదు. వినికిడి శక్తి పై ప్రభావం. జంతువుల నుంచి మనుషులను వేరు చేస్తుంది కేవలం మాటే! అదే మాటనే భాషగా మార్చుకొని మానవుడు ఎంతో ఎత్తుకు ఎదిగాడు. ఈ మాటకు ప్రధాన కారణం వినికిడి శక్తి ఈ వినికిడి శక్తి అనేది చిన్నారుల్లో రెండేళ్ల లోపే పూర్తి స్థాయిలో ఏర్పడుతుంది. ఈ రేండేళ్లలో దీని ద్వారానే మాట వస్తుంది. అనేక లోపాల కారణంగా చిన్నారుల్లో వినికిడి శక్తి కోల్పోతున్నారు. కానీ అన్ని ఉండి వినికిడి శక్తి క్రమంగా ఉండి మా అబ్బాయికి రెండేళ్లు వచ్చినా మాటలు రావడం లదంటూ...వైద్యుల వద్దకు ఇటీవల కాలంలో పదుల సంఖ్యలో తల్లితండ్రులు వస్తున్నారు. వారిని అన్ని రకాలుగా పరీక్షించిన వైద్యులు ఏ లోపం లేదని, వినికిడి శక్తి వందశాతం సక్రమంగా ఉందని చెప్పేవారు కూడా మాటలు ఎందుక సరావడం లేదు అనేదానికికారణాలు వెతుకుతున్నారు. ఇది ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువ మందికి ఈఎస్టీ వైద్యుల వద్దకు వచ్చిన సమస్య. దీంతో పరిశోధించిన శాస్త్రజ్యులు నిర్ధారించిన విషయం ఒక్కటే అదే టుర్ ఫోన్..!



## బుద్ధిమాంద్యానికీ కారణం...

మాటలు ఆలస్యం అయిన వారు భవిష్యత్తులో బుద్ధి మాంద్యానికి కూడా కారణం అవుతారని హెచ్చరిస్తున్నారు. అందు వలన రెండేళ్లలోపు చిన్నారులకు ఎటువంటిటన్ ఫోన్, వీడియో ప్లేయర్, కంప్యూటర్ చూసే అవకాశం ఇవ్వవద్దని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. ఒకప్పుడు రేడియో మ్యాగ్నటిక్ ఫ్రీక్వెన్సీ కారణంగా సెల్ఫోన్ వింటే రెండేళ్ల లోపు చిన్నారులలో క్యాన్సర్ వచ్చే అవకాశాలు పెరుగుతాయని, భవిష్యత్తులో కణితలు ఏర్పడతాయని హెచ్చరించారు. కానీ, అవన్నీ భవిష్యత్తులో వచ్చే ప్రమాదాలు. కానీ ప్రస్తుతం టర్ ఫోన్తో ప్రమాదం ఇప్పటికప్పుడే పొంచి ఉంది.

## మెదడు పై ప్రభావం..

పిల్లవాడు సాధారణంగా పది గంటలు మెలుకువగా ఉంటాడు. అందులో భోజనానికి, స్నానానికి మూడు గంటలు పోయినా గ్రహణ శక్తి ఉండే సమయం. ఏడు గంటలు.. ఈ ఏడు గంటల్లో రెండు గంటలు టర్ఫోన్ ఇచ్చినా సాధారణంగా ఆడియో ప్రభావం కన్నా వీడియో ప్రభావం మెదడు పై ఎక్కువగా ఉంటుంది. కాబట్టిలు 7 గంటలు కూడా దీని ప్రభావమే ఉండి చిన్నాది. కొత్త విషయాన్ని మాట్లాడటానికి ప్రయత్నించడు. అదే మాటలు ఆలస్యంగా కావడానికి కారణం అవుతుంది.

## గుర్తించడం ఎలా..?..

పిల్లవాడు సాధారణంగా పది గంటలు మెలుకువగా ఉంటాడు. అందులో భోజనానికి, స్నానానికి మూడు గంటలు పోయినా గ్రహణ శక్తి ఉండే సమయం.

ఏడు గంటలు.. ఈ ఏడు గంటల్లో రెండు గంటలు టర్ఫోన్ ఇచ్చినా సాధారణంగా ఆడియో ప్రభావం కన్నా వీడియో ప్రభావం మెదడు పై ఎక్కువగా ఉంటుంది. కాబట్టిలు 7 గంటలు కూడా దీని ప్రభావమే ఉండి చిన్నాది. కొత్త విషయాన్ని మాట్లాడటానికి ప్రయత్నించడు. అదే మాటలు ఆలస్యంగా కావడానికి కారణం అవుతుంది.

## థెరపిస్ట్ శిక్షణ..

ప్రస్తుతం మన సమాజంలో 10 శాతం మంది చిన్నారులు రెండేళ్ల లోపే టచ్ ఫోన్ చూపిస్తున్నారు. వీరిలో కనీసం 10 నుంచి 20 శాతం మంది వినికిడి లోపం సమ స్యతో బాధపడుతున్నట్లు వైద్యులు అంచనాకు వచ్చారు. అందు వలన తల్లిద్రం డ్రులు ఈ అలవాటు ఉంటే వెంటనే మానిపించడం, వెంటనే స్పీచ్ థెరపిస్టు కలిసి మాటలు మాట్లాడే ప్రక్రియను వేగవంతం చేసుకోవాలంటున్నారు.

## రెండేళ్లలోపు చిన్నారులకు ఫోన్లు ఇవ్వొద్దు.

పిల్లలు ఏడవకుండా తల్లిదండ్రులు ఫోన్లో వీడియోలు చూపిస్తున్నారు. దీంతో పి వాడు ఏడ్పు మానడానికి ఆనంద పడుతున్నారు. కానీ ప్రమాదాన్ని గుర్తించడం లేదు. సెల్ఫోన్లు చూపించడం వలన మాటలు ఆలస్యం అవుతాయన్న దాంతో సందేహం లేదు. తల్లితండ్రులు మాట్లాడక, కేవలం ఆయాల సంరక్షణ లేదా బేబీకేర్ సెంటర్లలో ఉండటం, వారు వీడియోలు చూపించడం కారణంగా మెదడులో మాట్లాడే కణాలు అభివృద్ధి చెందక మాటలు ఆలస్యం అవుతాయి. సమస్య తీవ్రతను గుర్తించి వెంటనే స్పీచ్ థెరపి ద్వారా వారిని సాధారణ స్థితికి తెస్తున్నారు. రెండేళ్ల లోపు చిన్నారులకు ఫోన్ చూపిస్తే ఆ పిల్లవాడి భవిష్యత్తును నాశనం చేసినట్టే. ఇలా అధిగమించవచ్చు.. మార్పు అనేది తల్లితండ్రులనుండేమొదలు కావాలి. మొబైల్ పై నియంత్రణ అనేది వారి నుంచే ప్రారంభమవ్వాలి. మొబైల్ ఫోన్ వాడడం తగ్గించాలి. అవసరం. ఉంటే తప్పా ఇతర వ్యక్తులతో మాట్లాడవద్దు. అప్పుడే తల్లిదండ్రులను చూసి పిల్లలు తమ వాడకం తగ్గించుకుంటారు. అలాగే ప్రతి ఇంట్లోనూ మొబైల్ ఫ్రీ జోన్ ఏర్పాటు చేసుకోవాలి. ఉదాహరణకు బెడ్రూం, డైనింగ్ ప్లేస్లో ఫోన్ వాడకుండా ఉండాలి. అక్కడ తల్లిదండ్రులు ఎట్టి పరిస్థితుల్లోనూ వాడవచ్చు. ప్రతి రోజూ కొద్ది సమయం స్క్రీన్ లేని టైంగా డిక్లేర్ చేసుకోవాలి. ఇది ప్రతి ఇంట్లోనూ జరగాలి. వీటి ద్వారా మెల్లమెల్లగా పిల్లలు యూజెన్ తగ్గుతుంది.

